TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 86 ISSUE NO : 86 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శనివారం, ఆగష్టు 30 2025 Saturday,August,30,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-



## జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

### రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

**- జీఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు మిగతాది 2లో...

# జీఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

### రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది

**జీఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి**

**తెలంగాణ డిప్యూటి సీఎం భట్టి డిమాండ్**



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్‌ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి.. పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం మిగతా2లో...

## రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం




**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య**

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్**

**అమరావతి,ఆగస్టు 29:** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతాది 2లో...




## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**






## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

2లో.

### : టోక్యోలో మోదీ

**టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం**

**ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని**

**త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా**

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

### ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

**హైదరాబాద్, ఆగస్టు 29:** హైదరా బాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారం భం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాం తాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు మిగతా2లో...






## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 29:** స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా.. మిగతా2లో...

## ఆగని వానలు

- అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..
- ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే
- ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా




## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

**అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్**

**విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష**



**హైదరాబాద్, ఆగస్టు 29:** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. మిగతాది 2లో...

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 86
Saturday,august,30,2025
శనివారం,
ఆగష్టు 30, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

(మొదటి పేజి తరువాయి)

సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి.

# జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

**టోక్యో, ఆగస్టు 29:** భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవల ం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్ర మాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగు

# జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)



ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రు లు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం:మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 29:** రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి**

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట**

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్,

# రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం

**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**



**అమరావతి, ఆగస్టు 29:**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఆగని వానలు

**హైదరాబాద్, 29:** తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

# స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పందించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో మీరు అత్యంత చురుకైన నాయకులలో ఒకరు. నిజాం కళాశాల పూర్వ విద్యార్థిగా, మీరు ఎక్స్ వేదికగా మా సమస్యలను ముందుగానే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము అని సుమన అనే విద్యార్థిని ట్వీట్ చేశారు. ఇటీవలే నేను నిజాం కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశాను. టీసీ తీసుకునేందుకు వెళ్తే.. ఆర్టీఎఫ్ రూ. 28 వేలు, ఎంటీఎఫ్ రూ. 14 వేలు చెల్లించాలని అడిగారు. ఇప్పటి వరకు తమకు ఫైనల్ ఇయర్ స్కాలర్‌షిప్ చెల్లించలేదు. మాది మధ్య తరగతి కుటుంబం.. దయచేసి తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నట్లు సుమన్ ప్రభుత్వాన్ని కోరారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ**

**ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**

**హైదరాబాద్, ఆగస్టు 29:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వా హణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు,



అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎలాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు.

# వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్29:** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ టౌన్ షిప్ లో అమృత్ స్కీం లో భాగంగా 76 లక్షల రూపాయల లతో వేసే పైప్ లైన్ పనులను షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...శ్రీ బాలాజీ టౌన్ షిప్ లో విద్యుత్,డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించుటకు హామీ ఇచ్చారు. అదే విధంగా అవసరమైన సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,నేతల చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, శివ శంకర్ గౌడ్,కొప్పునూరి ప్రవీణ్,శ్రీకాంత్ రెడ్డి, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, మురళీమోహన్(అప్పి),జ జయప్రకాష్, మాధవులు,కరుణాకర్, రవితేజ,దిలీప్,నల్లమోని శ్రీధర్, శంకర్, కాలనీ వాసులు,మండవ మురళీధర్ రావు, రాజిరెడ్డి, శ్రీనివాస్,బాలు నాయక్, రాజు,శ్రీకాంత్, రవి, మున్సిపల్ కమిషనర్ సునీత,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్, ఏఈ సాయి కిరణ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక స్వామికి ప్రత్యేక పూజ లో పాల్గొని తీర్థ ప్రసాదాలు

**తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్జి విజయ్ కుమార్**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్29:**రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చెక్కలోని కూడ గ్రామంలో శ్రీ వినాయక స్వామి వారికి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొని అన్న ప్రసన్న తీర్థ ప్రసాదాలు అందించారు తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని పంటలు బాగా పండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలపై అ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు పూజ అనంతరం గ్రామస్తులతో భక్తిశ్రద్ధలతో భజన ఆట పాటలతో ఎంతో వైభవంగా కోలాటంలో పాల్గొనడం జరిగింది పూజా కార్యక్రమంలో పాల్గొన్నవారు.. జి జంగయ్య జి అర్జునయ్య. శీలం బాలరాజ్. జి ఆంజనేయులు. జి రాధాకృష్ణ.జి శ్రీనివాస్. జి రాజశేఖర్ శ్రీరామాంజనేయ భజన భక్తులు గ్రామ పెద్దలు యువకులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ప్రాణాపాయం నుంచి డ్రైవర్‌ను రక్షించి హృదయాలు గెలుచుకున్న


**రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**



**నమస్తే భారత్:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపం లో గురువారం సాయంత్రం రెండు లారీలు ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో ఒక లారీ డ్రైవర్ వాహనంలోనే ఇరుక్కుపోయి తీవ్ర ప్రాణాపాయ పరిస్థితిలో చిక్కుకున్నాడు. అక్కడి ప్రజలు భయాందోళనలకు గురవుతుండగా.విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తక్షణం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదస్థలంలో ఉన్న వారిని ధైర్యం చెప్పి, స్వయంగా ముందుకు దిగి డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీయడానికి కృషి చేశారు.ప్రజా ప్రతినిధిగా మాత్రమే కాకుండా, మానవతావాదిగా తన నిజమైన స్వభావాన్ని చూపిస్తూ డ్రైవర్ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు.డ్రైవర్‌ను రక్షించిన ఈ ఉదారమైన చర్యను ప్రత్యక్షంగా చూసిన ప్రజలు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు.ఇలాంటి క్షణాల్లో తక్షణం స్పందించడం ద్వారా నిజమైన ప్రజా సేవకుడిగా మరోసారి నిరూపించుకున్నారు డిప్యూటీ స్పీకర్ అని స్థానికులు అభినందనలతో ముంచెత్తారు.

# వివేకానంద సేవా సమితి,గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని పూజలో పాల్గొన్న

**పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రామాదేవి దంపతులు**






**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్29:** షాద్ నగర్ పట్టణంలోని శ్రీవివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజా కార్యక్రమంలో అలాగే కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రమాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే నందిగామలో బిజెపి సీనియర్ నాయకులు రాములు ఆధ్వర్యంలో విష్ణువర్ధన్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.గణనాథుని ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.. వివిధ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ బాస్కర్,పసుల నర్సింహా యాదవ్, వెంకటేశ్వర రెడ్డి,రాములు, అనిల్ కుమార్ గౌడ్,ప్రదీప్ రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**భైంసా సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ముమ్మర సహాయక చర్యలు చేపడుతున్న నిర్మల్ పోలీసులు**
**బాసర గోదావరి నది ఘాట్ల వద్ద పోలీసుల నిరంతర గస్తీ**
**నీటి నిల్వలో చిక్కుకున్న ప్రజలను వేగంగా స్పందించి రక్షణ కల్పిస్తున్న పోలీసులు**
**24 గంటలు పోలీసు అధికారులు సిబ్బంది, ప్రజల భద్రత కొరకు క్షేత్రస్థాయిలో పని చేయాలి**
**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**

**తేదీ, 29. 08. 2025,(నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్ జిల్లా. భారీ వర్షాల కారణంగా భైంసా సబ్ డివిజన్ ప్రాంతాలైన బాసర, తానూర్, భైంసా గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి.ఎక్కడెక్కడ అయితే వర్షపు నీరు రోడ్ల మీదకు వచ్చిందో అక్కడ అంతా పోలీసులు ముమ్మర సహాయక చర్యలు చేపడుతున్నారు.ముఖ్యంగా బాసర లోని పలు ప్రాంతాల్లో వర్షపు నీటిలో చిక్కుకున్న వృద్ధులు, మహిళలు, చిన్నారులను సురక్షిత ప్రదేశాలకు తరలించి వారి ప్రాణాలను రక్షించారు. రోడ్లపై నిలిచిన నీటిలో వాహనదారులు సురక్షితంగా వెళ్లేలా మార్గనిర్దేశం చేశారు.అంతేకాక బాసర గోదావరి నది ఘాట్ల వద్ద వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా పోలీసులు నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారు. ఘాట్ వద్దకు వచ్చే ప్రజలను అప్రమత్తం చేస్తూ, భద్రత కోసం అవసరమైన సూచనలు అందిస్తున్నారు. వాహనదారులు – పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న







తరుణంలో నిర్మల్ పోలీసులు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.అదే సమయంలో ట్రాఫిక్ స్తంభించకుండా అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్లు చేస్తున్నారు.

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు 24 గంటలు క్షేత్రస్థాయిలో ప్రజలతోనే ఉంటూ, "ప్రజల భద్రతే లక్ష్యంగా సహాయక చర్యలు చేపడుతున్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా (మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి)



**తేదీ, ఆగస్టు, 29, 2025-( నమస్తే భరత్ ప్రతినిధి :**నిర్మల్ పట్టణంలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యన్.టి.ఆర్ మినీ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన సీయం కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులను అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ భారత క్రీడలకు చేసిన సేవలు అమోఘమని, ఆయన స్ఫూర్తితో ప్రతి క్రీడాకారుడు కృషి చేస్తే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమని అన్నారు. జిల్లాలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి క్రీడల శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్, ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మనాభ గౌడ్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ అన్నపూర్ణ గౌడ్, ట్రస్మా అధ్యక్షులు చంద్ర గౌడ్, పెటా సెక్రటరీ భోజన్న, పెటా అధ్యక్షుడు భూక్యా రమేష్ తదితరులు క్రీడల ప్రాధాన్యాన్ని వివరించారు. జిల్లా వ్యాప్తంగా పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# టోల్ గేట్ల సమస్యపై సిపిఎం పోరాట ఫలితంగా విజయం

**ఫాస్టాగ్ ఎత్తివేయాలని డిఎఫ్ ఓ తో సిపిఎం నాయకుల చర్చలు... సానుకూలంగా స్పందించిన అధికారులు...**
**ములుగు జిల్లా వాహనదారులకు మినహాయింపు.**

**నమస్తే భారత్ములుగు జిల్లా తేదీ, 28/08/2025గురు వారం:** గోవిందరావుపేట ఆగస్టు 28:- వాహనదారుల పై పసర, ఎటూర్ నాగారం రహదారిపై చెక్ పోస్ట్ ఏర్పాటుచేసి ఫస్టాగ్ పేరుతో డబ్బులు వసూలు చేయడానికి నిరసిస్తూ గత నెల రోజులుగా సిపిఎం పార్టీ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరుగుతుంది. దీంతో స్పందించిన ఫారెస్ట్ డివిజనల్ అధికారులు డీఎఫ్ఓ జాదవ్ గారు, ఎఫ్ డి ఓ రమేష్ గారు, ఎటునాగారం రేంజర్ అబ్దుల్ రహమాన్ చర్చలకు ఆహ్వానించారు. గురువారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి బిరెడ్డి సాంబశివ నేతృత్వంలో ములుగు డిఎఫ్ఓ తో పసర అటవీ క్షేత్ర కార్యాలయంలో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం చర్చలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాంబశివ జిల్లా అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ ములుగు జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు టాటా మ్యాజికులు ట్రాన్స్పోర్ట్ గూడ్స్ కార్లలో ప్రయాణిస్తూ జీవనం కొనసాగిస్తారని అన్నారు. ములుగు అటవీ శాఖ పసర ఎటునాగారం రహదారి మధ్యలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారని అన్నారు.ఒక్కొక్క వాహనదారుని దగ్గర నుండి ప్రతిరోజు 200 నుండి 300 రూపాయల వరకు



ఫాస్టాగ్ పేరుతో వసూలు చేస్తున్నారని తెలిపారు.అదే విధంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులపై అదనంగా పది రూపాయలు చార్జి వేస్తున్నారని వివరించారు.వెంటనే వీరి వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం ఆపాలని కోరారు. ఆర్టీసీ పేరుతో ప్రయాణికులపై అదనపు వసూలు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నాయకులు పెట్టిన ప్రతిపాదనకు డిఎఫ్ఓ ఎఫ్డిఓ సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న వాహనాల దగ్గర 1972 యాక్ట్ ప్రకారం వసూలు చేస్తున్నామని తెలిపారు.స్థానిక ములుగు జిల్లా వాహనదారులకు ఎలాంటి డబ్బులు పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే విధంగా లింక్ ప్రొవైడ్ చేస్తామని తెలిపారు. వాహనదారులు తమ ఆర్సి ఆధార్ కార్డు ఇతర డీటెయిల్స్ సబ్మిట్ చేయాలని కోరారు.అదేవిధంగా జిల్లా వాహనాలకు ఫాస్టాగ్ బిల్లు పడకుండా ఉండేందుకు డైవర్షన్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీ



ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రయాణికులపై భారం పడకుండా చూస్తామని వివరించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాహనదారులకు అండగా నిలబడతామని ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న తమకు తెలియజేయాలని కోరారు. అటవీ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.శుక్రవారం తలపెట్టిన ధర్నాను విరమించుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ చర్చల్లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్,తుమ్మల వెంకటరెడ్డి,పొదిళ్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, గొంది రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సేవా సమితి,గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని పూజలో పాల్గొన్న

**పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రామాదేవి దంపతులు**

**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్29:** షాద్ నగర్ పట్టణంలోని శ్రీవివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజా కార్యక్రమంలో అలాగే కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రమాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అలాగే నందిగామలో బిజెపి సీనియర్ నాయకులు రాములు ఆధ్వర్యంలో విష్ణువర్ధన్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. గణనాథుని ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.వివిధ గణేష్ ఉత్సవ కమిటీ



సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ బాస్కర్,పసుల నర్సింహా యాదవ్, వెంకటేశ్వర రెడ్డి,రాములు,



అనిల్ కుమార్ గౌడ్,ప్రదీప్ రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# నూతన గ్రామపంచాయతీ, అంగన్వాడి, సీసీ రోడ్డు నిర్మాణాలను కొబ్బరికాయ కొట్టి భవన నిర్మాణాలను ప్రారంభించిన

## డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్



**నమస్తే భారత్ :-చిన్నగూడూర్** :మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూర్ మండలం లోని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో గుండం రాజుపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ, అంగన్వాడి, సీసీ రోడ్డు నిర్మాణాలను కొబ్బరికాయ కొట్టి భవన నిర్మాణాలను ప్రారంభించిన డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు ఇందులో భాగంగానే కిరణ్, గంగన్న, రంజిత్, వెంకన్న, ప్రభాకర్, బిక్కు, సుధాకర్, ఉపేందర్, శ్రీను, వెంకన్న, ముఖేష్, శ్రీధర్, రామన్న, నాగయ్య, సైదమ్మ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# రాజీవీఎం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా వీసారపు శ్రీపాల్ రెడ్డి



**నమస్తే భారత్ :-మరిపెడ** :రాహుల్ గాంధీ విచార్ మంచ్ రాజీవీఎం .ఈ సంస్థ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ. ఇది కాంగ్రెస్ పార్టీ విధానాలను, గాంధీ ఐడియాలజీని మరియు రాహుల్ గాంధీ ఆలోచనని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన సంస్థ. దీనికి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వీసారపు శ్రీపాల్ రెడ్డి కి సంస్థ జాతీయ అధ్యక్షులు. జితేశ్వరి ఆనంద్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి చిగురు శకుంతల ద్వారా నియామక పత్రాన్ని పంపించారు. ఈ ప్రతిని గౌరవనీయులు ప్రభుత్వ విప్ మరియు డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే అభినందనలు తెలియజేస్తూ ఈ సంస్థ యొక్క అన్ని మండలాల కమిటీలను వేసుకొని గాంధీ ఐడియాలజీని కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి ,మండల అధ్యక్షులు పెళ్లి రఘువీర్ రెడ్డి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు , మరిపెడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ అల్వాల ఉపేందర్ తదితరులు అభినందనలు తెలియజేశారు

# ప్రతాప్ ఫ్రూట్స్ మార్కెట్‌లో గణనాథుని నిత్య పూజలు అన్నప్రసాదం

## ప్రధాన అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 29**:షాద్‌నగర్ పట్టణంలో చెటన్‌పల్లి బైపాస్ రోడ్డులోని ప్రతాప్ ఫ్రూట్స్ మార్కెట్ ప్రాంగణంలో గణనాథునికి నిత్య పూజలు, అన్నదానం కార్యక్రమం ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రవీణ్, శేఖర్ ఆధ్వర్యంలో, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, సహకారంతో ముచ్చటగా మూడో రోజూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని లంబోదరుడిని ఆరాధించారు. అనంతరం అన్నప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, అగునూరు విశ్వం, రఘుమారెడ్డి, బీసీ సేన షాద్‌నగర్ యువజన అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, రవి, రాజు, రంజిత్, శేఖర్, నవీన్, రఘు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. స్థానికులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు, అన్నదానంలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువుకు దూరం చేయడం కోసం

## కొన్ని చిన్న చిన్న సాకులు చెప్పి కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను తరలించే కుట్రను మానుకోవాలనీ టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ డిమాండ్ చేశారు


OFFICE OF THE ZONAL OFFICER, ZONE- VI, TGSWREIS, SAROORNAGAR, HYDERABAD.

From
The Zonal Officer, Zone-VI
TGSWREIS,
Saroornagar, Hyderabad.
Dist.

To
The Principal,
TGSWRS / JC (B),
Kondurg,Ranga Reddy

Rc. No. A1/Kondurg/Building/ /2025-26, Dt: 28.08.2025.

Sir,

Sub: Zonal Office, Zone-VI, TGSWREIS, Hyd. – Shifting of School Building of TGSWRS / JC (B), Kondurg, Ranga Reddy Dist . – Certain instructions to Principal – Reg.
Ref: Lr. Rc. No. A1/123/Admin./TGSWRS JC / Kondurg/RR Dist Dt: 25.08.2025 of the Principal, TGSWRS / JC (B), Kondurg, R.R. Dist.

@@@

With reference to the subject cited above, the Principal, TGSWRS / JC (B), Kondurg, Ranga Reddy District is hereby directed to follow the instructions about shifting of school building:

- The Principal, TGSWRS / JC (B),Kondurg, Ranga Reddy District - Prepare a letter, Need a New Building to Shifting the this institution with reasons to Addl. Collector, Ranga Reddy District and submit & Discuss with Sir.
- The Principal, TGSWRS / JC (B),Kondurg, Ranga Reddy District - Prepare a letter, Need a New Building to Shifting the this institution with reasons to Special Officer of the institution, Ranga Reddy District and submit & Discuss with Sir/Madam.
- The Principal, TGSWRS / JC (B),Kondurg, Ranga Reddy District – Search a building and submit the Proposals to Addl. Collector, Ranga Reddy District.

Therefore the Principal, TGSWRS / JC (B), Kondurg, Ranga Reddy District is hereby directed to follow the instructions and send compliance report to this office.

28/8/2025
Zonal Officer, Zone-VI,
TGSWREIS, Hyd.



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 29**:సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను కొందరు నాయకులు అదే విద్య వ్యవస్థలో ఉన్న స్వార్థపరులు కొన్ని చిన్న చిన్న విషయాలను సృష్టించి వాటినీ బూచిగా చూపించి కొందుర్గు మండల కేంద్రంలోఉన్న గురుకుల బాలుర పాఠశాలను వాళ్లకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలకు తరలించే కుట్రను మానుకోవాలని పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడం కోసమే కనుక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అట్టి గురుకుల బాలుర పాఠశాలను కొందుర్గు మండల కేంద్రంలోని కొనసాగేటట్టుగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు మెరుగైన విద్య కోసం ఏమైనా మార్పులు చేర్పులు చేయాలి తప్ప గురుకుల బాలుర పాఠశాలను తరలించే కుట్రను మానుకోవాలని మళ్లీ ఇలాంటివి కుట్రలు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సింగపాగ జంగయ్య మాదిగ తెలిపారు.

# పవిత్ర గణపతి వేడుకల్లో అపవిత్ర పాటలకు స్థానం లేదు

## మన ధర్మం, మన సంప్రదాయం - మన భాధ్యత

**షాద్ నగర్(నమస్తే భారత్) రిపోర్టర్ న్యూస్ ఆగస్టు 29**:వినాయక చవితి పండుగ అనేది మన సనాతన ధర్మానికి, మన సంస్కృతికి ప్రతీక. ప్రతి గ్రామం, ప్రతి వీధి గణపతి మండపాలతో కళకళలాడుతుంది. కానీ, ఇటీవలి కాలంలో గణపతి మండపాల వద్ద భక్తి రసానికి విరుద్ధంగా అసభ్యకరమైన సినిమా పాటలు వినిపించడం, మద్యం సేవించి నృత్యాలు చేయడం వంటి దృశ్యాలు మన దృష్టికి వస్తున్నాయి. ఈ విధానం మన సంప్రదాయాలను దెబ్బతీసేలా, పవిత్రమైన పండుగ వాతావరణాన్ని కలుషితం చేసేలా మారుతోంది. గణపతి మండపాలు భక్తి కేంద్రములు కావాలి. అక్కడ భజనలు, హారతులు, కోలాటాలు, బతుకమ్మలు, సాంప్రదాయ గీతాలు వినిపిస్తేనే ఆ వాతావరణం పవిత్రతను సంతరించుకుంటుంది. గణపతి శోభాయాత్రలు కూడా తాళం, డప్పు, నాదస్వరాలు, భక్తి గీతాలతో సాగితేనే పండుగ ఆధ్యాత్మికతకు అనుగుణంగా ఉంటుంది. అసభ్య గీతాలతో ఊరేగింపులు జరగడం అనేది మన ఆచార సంప్రదాయాలకు అవమానం మాత్రమే. మన సంస్కృతి, మన పండుగలు వినోదం కోసం కాదు. అవి ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి సంకేతాలు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి, మండపాల వద్ద కేవలం భక్తి గీతాలు, సాంప్రదాయ కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. భక్తి వాతావరణాన్ని చెడగొట్టే పనులు ఎట్టి



పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదు. గణపతి పండుగ పవిత్రతను కాపాడటం మనందరి భాధ్యత. మన ధర్మాన్ని కాపాడుకోవాలంటే, మన పండుగలను సాంప్రదాయ పద్ధతిలోనే జరపాలి. అప్పుడు మాత్రమే గణపతి పూజ యొక్క అసలు పరమార్థం నిలుస్తుంది. ఏ పండుగ వేడుకలు జరిగినా, వాటిలో ఉత్సాహం నింపే ప్రధాన అంశం సంగీతం. నేటి కాలంలో డీజేలు అనేవి ప్రతి పండుగ, శుభకార్యక్రమాలలో భాగమైపోయాయి. డీజేలు వాడటం వలన కార్యక్రమం మరింత ఉత్సాహంగా, ఆసక్తికరంగా మారుతుంది. అయితే అదే సమయంలో ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. అధిక శబ్దంతో డీజేలు పెట్టడం వలన శబ్ద కాలుష్యం పెరిగి, వృద్ధులు, పిల్లలు, రోగులు, విద్యార్థులు వంటి వారికి ఇబ్బందులు తలెత్తుతాయి. పండుగలు మన ఆనందం కోసం జరుపుకుంటాము కానీ ఆ ఆనందం వేరొకరికి ఇబ్బందిగా మారకూడదు. అందుకే డీజే శబ్దాన్ని పరిమితి లోపల ఉంచటం ప్రతి ఒక్కరి బాధ్యత. డీజేలు వినోదం కోసం మాత్రమే కాకుండా, భక్తి రసాన్ని పెంచేలా కూడా వాడుకోవచ్చు. మన సంప్రదాయ పాటలు, భజనలు, కోలాటాలు, హరినామ సంకీర్తనలు, ముత్యాల పల్లకులు వంటి సాంప్రదాయక కార్యక్రమాలను డీజే ద్వారా అందిస్తే, ఆ వేడుకకు మరింత అందం, ఆధ్యాత్మికత చేకూరుతుంది. అయితే డీజేల్లో అసభ్యకరమైన సినిమా పాటలు, రాజకీయ పాటలు, నాయకుల నినాదాలు, గందరగోళం కలిగించే శబ్దాలు పెట్టడం పూర్తిగా నివారించాలి. అలాంటి వాటివల్ల మన పండుగ వాతావరణం చెడిపోవడమే కాకుండా, మన సనాతన ధర్మం, మన సంప్రదాయాల పట్ల గౌరవం తగ్గిపోతుంది. మన పండుగలు, వేడుకలు భక్తి, భ్రాతృత్వం, ఆనందానికి ప్రతీకలు. అందుకే డీజే వాడకంలో మితిమీరిన శబ్దానికి బదులు సాంప్రదాయం, భక్తి, సాంస్కృతిక విలువలు ప్రతిబింబించే సంగీతాన్ని ప్రోత్సహించాలి. మనం గుర్తుంచుకోవలసినది ఏమిటంటే – డీజేలు ఆనందం కోసం మాత్రమే, ఇబ్బంది కలిగించేందుకు కాదు. సంప్రదాయాలను కాపాడుతూ, సాంస్కృతిక గౌరవాన్ని నిలబెట్టి, డీజే వినియోగాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

–యస్ రాఘవేందర్ గౌడ్.

# తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్**:మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యంతరాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2 న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, 31న డీ పీ వో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని, అనంతరం సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని ఆమె తెలిపారు. జిల్లాలోని ధన్వాడ, మరికల్, ఊట్కూర్ మండలాలలో 650 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాలు 8 ఉన్నాయని, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఆయా పోలింగ్ కేంద్రాల పై తుది నిర్ణయం తీసుకుందామని సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 30న( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శన్ రెడ్డి, నగర అధ్యక్షుడు సాగర్, టిడిపి నాయకుడు రాఘవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు




**నమస్తే భారత్ :-కేసముద్రం** :జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నుండి ఉప్పరపల్లి రోడ్డు వరకు రన్ నిర్వహణ జెండా ఊపి ప్రారంభించిన డిఎస్పి తిరుపతిరావు. నేడు జాతీయ క్రీడ దినోత్సవం ( మేజర్ ధ్యానచంద్ జయంతి ) సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఉప్పరపల్లి రోడ్డు నందు వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ నిర్వహించారు, ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు.సీఐ సర్వయ్య.మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వేం చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో క్రీడాకారులకు హాకీ బ్యాట్స్,బాస్కెట్ బాల్స్, వాలీ బాల్స్,టెన్నాయిట్ రింగ్ బాల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను శాల్వాతో సత్కరించరూ. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ. చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యం. చదువులో ఆసక్తి, ప్రతిభ పెరగాలంటే క్రీడాలు అవసరం..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలను, క్రీడాకారులను ప్రోచేస్తున్నారు..క్రీడాల వలన శారీరకంగా, మానసికంగా శక్తి సామర్థ్యాలు. పెరుగుతాయి .క్రీడాకారులకు అన్ని విధాలుగా వేం చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళీధర్ రాజ్ ,బండారు వెంకన్న,కూరెల్లి సతీష్,కదిరే సురేందర్, దస్రు నాయక్,బండారు దయాకర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,సాంబయ్య బానోత్ వెంకన్న,రఫీ,తాజోద్దీన్,తరాల సుధాకర్,అల్లం గణేష్ యాదవ్, బన్నిశెట్టి వెంకటేష్, ఎలేదర్,రాజేష్, సుమన్, అరుణ్, ఎండీ సమీర్,హరి.కృష్ణ,అభి,మహేష్,ఉప్పునూతల శ్రీను,శేఖర్ రెడ్డి,మురారి, హెడ్మాస్టర్ రాజు, ఎంఈఓ యాదగిరి, ఫిజికల్ డైరెక్టర్స్ కొప్పుల శంకర్,విజయ్ చందర్,తదితరులు పాల్గొన్నారు

# అన్నదానం ప్రారంభించిన: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్





**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్**:నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విగ్రహం దగ్గర పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలంతా వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని అందరూ సుఖశాంతోషలతో సంతోషంగా ఉండాలని ప్రజలకు, పోలీసులకు అంతా మంచి జరగాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 1485 గణేష్ విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని వాటికి జియో ట్యాగ్ చేయడం జరుగుతుందని ఏక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పోలీసులు తెలుసుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. వినాయక మండపాల దగ్గర వాలంటీర్లు తప్పకుండా ఉండాలని పోలీసు వారు తనిఖీకి వచ్చిన సమయంలో వారికి సహకరించాలని జిల్లా పరిధిలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియా పై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలలో డి జే లను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఏక్కడ ఎలాంటి సమస్యలున్న వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్100 కి, 24ౌ7 పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యం డి, రియాజ్ హుల్ హక్, సిఐ శివ శంకర్,ఆర్ ఐ నరసింహ,ఎస్ ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్,ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్, ఎస్ బి, డి సి ఆర్ బి,డిపిఓ స్టాఫ్, హోం గర్డ్స్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి



**నమస్తే భారత్ :-తొర్రూరు**:ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీపాద నిరంజన్ పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం మండలంలోని వెలికట్ట శివారు రామా ఉపేందర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. నిరంజన్ ను ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మార్కెటింగ్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ వి. శ్రీనివాస్, సహచర ఉద్యోగులు, ఆయా సంఘాల నాయకులు, స్థానికులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. నిరంజన్ అంకితభావం గల ఉద్యోగి అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించారని గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగులను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ మాట్లాడుతూ. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిలో కార్యదర్శి కీలకంగా వ్యవహరిస్తాడని, ఆ కోవలోనే కార్యదర్శి నిరంజన్ అంకితభావంతో పనిచేశాడని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భట్టు నాయక్, మామునూరు ఏసిపి వెంకటేష్, మార్కెటింగ్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖరం, మార్కెటింగ్ విభాగం ఈఈ ఎల్లేష్, డి ఎం ఓలు వెంకటేశ్వర్లు, సంతోష్ కుమార్, వరంగల్ మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఖమ్మం పెన్షనర్స్ కార్యదర్శి జెల్లా వెంకటేశ్వర్లు, ఖమ్మం టిఎన్జీవో మార్కెట్ కమిటీ అధ్యక్షులు కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 86
Saturday,august,30,2025
శనివారం,
ఆగష్టు 30, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష మరియు జాతీయ క్రీడా దినోత్సవం

**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ శుక్రవారం ఘనంగా గిడుగు రామమూర్తి,హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి లను పురస్కరించుకొని జాతీయ భాషా దినోత్సవాన్ని,జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్ ను శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు వారందరికీ ప్రాతఃస్మరణీయుడని భాషా సంస్కర్తగా,నవరస భాష వ్యాసకర్తగా,ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికుడిగా పేరుపొందిన వ్యక్తిగా,భాషా రంగంలో గిడుగు చేసిన కృషి అపారమైంది అన్నారు. అందుకే గిడుగు వెంకట రమణమూర్తి జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహిస్తున్నామని విద్యార్థులకు వివరించారు.తదనంతరం ప్రిన్సిపాల్ భీ%శీ%రెడ్డి, ఉపాధ్యాయులు సిద్రాం మాట్లాడుతూ




ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ధ్యాన్ చంద్ ఒకడని భారతదేశానికి హాకీలో 1928,1932,1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు తెలుగు భాష



ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మరియు విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడలలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రాధిక, ప్రభావతి,అరుణ,లక్ష్మీ,నర్మద తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణ పేట జిల్లాకు చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లాకు పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లాకు చెందిన దాదాపు 75 మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీల లో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి వెండి, బంగారు పతకాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులు, వారి వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోచ్ ల సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో కఠిన , కఠోర సాధన చేస్తే గాని జాతీయ స్థాయికి వెళ్ళలేమన్నారు. కానీ మన జిల్లాకు చెందిన ఇంత మంది విద్యార్థినీ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం జిల్లాకే గర్వ కారణం అన్నారామె. ప్రతిభ చాటిన క్రీడాకారులను సన్మానించడం మా బాధ్యత అన్నారు. జిల్లాకు చెందిన క్రీడాకారులకు జిల్లా యంత్రాంగం ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. క్రీడలు క్రమశిక్షణ,లైఫ్ స్కిల్స్ నేర్పుతాయన్నారు. ఆటలతో పాటు చదువు ముఖ్యమని చెప్పారు. జాతీయస్థాయి లో ప్రతిభ చాటిన విద్యార్థులను అంబాసిడర్లు గా చేస్తాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ..వెనక బడిన జిల్లాగా పేరున్న



నారాయణపేట ప్రాంతంలో క్రీడల పరంగా అన్ని వసతులు లేకపోయినా ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయికి వెళ్లడం గొప్ప విషయం అన్నారు. క్రీడల పరంగా జిల్లాకు మంచి పేరు ఉందన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలన్నారు. భేటీ పడావో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన ఇద్దరు క్రీడాకారులను అంబాసిడర్లు గా ఎంపిక చేసి ఆడపిల్లలను ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇంత మంది విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని ప్రతిభ చాటడం జిల్లాకు గర్వకారణం అన్నారు. ఇంతటితో ఆగకుండా ఇక ముందు కూడా ఆ పై స్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. జిల్లా నుంచి ఒలింపిక్ క్రీడలకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. డీ వై ఎస్ ఓ




వెంకటేష్ మాట్లాడుతూ.. ధన్వాడ కేజీబీవీ లో రెజ్లింగ్ హాల్ ఏర్పాటుకు మరియు నారాయణపేట స్టేడియం మైదానంలో ట్రాక్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ కొన్ని లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మైదానంలో క్రీడాకారులకు కావాల్సిన క్రీడా పరికరాలు గాని మైదానాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని క్రీడాకారులకు కలెక్టర్ ఇస్తున్న ప్రోత్సాహం మరువ లేనిదని ఆయన చెప్పారు. అంతకు ముందు కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన జిల్లా విద్యార్థులు బాలా మణి, బసంత్ మాట్లాడుతూ.. కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహంతో తాము భారత దేశం తరపున క్రీడల్లో పాల్గొని సత్తా చాటుతామని తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 52 క్రీడాకారులను కలెక్టర్ శాలువా, మెమెంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీజికల్ డైరెక్టర్లు సాయినాథ్, వెంకటప్ప, అనంతసేన,నరసింహులు రవికుమార్, స్వప్న, సౌమ్య, కోచ్ లు రఘు, శ్రీనివాస్, హారిక, క్రీడాకారులు పాల

# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.



**తేదీ, ఆగష్టు, 29, 2025-( నమస్తే భరత్ ( ప్రతినిధి):**నిర్మల్:– జిల్లాలో శుక్రవారం కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్‌తో కలిసి బైంసా పట్టణంలోని రావుల్‌నగర్, ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో అధికంగా రావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని పునరావాస




కేంద్రాలకు తరలిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 91005 77132 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, వరదల కారణంగా ఎవరూ ప్రవాహం నీటిలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు అనంతరం భైంసా మండలంలోని దేగామ వంతెనను కలెక్టర్, ప్రత్యేక అధికారి పరిశీలించారు. వంతెన



పరిసర ప్రాంతాలలో వరద పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడుతూ వరద నీటిప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా కుంటాల మండలంలోని అందకూరు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, వరదల వల్ల వంతెనలు, రహదారులు సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న చోట త్వరలోనే శాశ్వత మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఆర్ అండ్ బి డిఈ సునీల్, మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల నేపథ్యంలో తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.

**తేదీ, ఆగష్టు, 29, 2025 - ( నమస్తే భరత్ ప్రతినిధి):** శుక్రవారం నిర్మల్ పట్టణంలోనే కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ,మాట్లాడుతూ,మండల కేంద్రాలు,గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ఇప్పటికే ప్రదర్శించామని తెలిపారు. ఈ జాబితాలపై అభ్యంతరాలను ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. ఆ తరువాత సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ, వార్డు వారీగా ఫోటోలతో కూడిన తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా రాజకీయ పక్షాలు సహకరించాలని, ఓటరు జాబితాలు, పోలింగ్



కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా గడువులోగా సమర్పించాలని సూచించారు. అభ్యంతరాలను పరిశీలించి తుది జాబితాలో సవరణలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ



సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ రెడ్డి, ఎంఐఎం నాయకుడు మజార్, బీఆర్ఎస్ నేత కోరిపెల్లి రాంకిషన్ రెడ్డి, రమేష్, టీడీపీ రమేష్, వైఎస్ఆర్‌సీపీ నరేష్, ఆమ్ ఆద్మీ పార్టీ హైదర్, తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం ఇప్పించాలి

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి రాష్ట్ర విద్యాశాఖ అధికారికి నారాయణపేట తపస్ జిల్లా శాఖ వినతి,నారాయణపేట సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీసం వేతనం ఇప్పించాలని, సమ్మె కాలానికి వారికి వేతనం చెల్లించాలని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా శాఖ పక్షాన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ అదనపు డైరెక్టర్ లింగయ్యలను కలిసి,విన్నవించారు.పదోన్నతులను సవ్యంగా పూర్తి చేసినందుకు వారికి సంఘ పక్షాన సన్మానించారు.సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు విడుదల చేయాలని,వారికి విన్నవించారు. పదోన్నతుల వల్ల ఖాళీ ఏర్పడిన ప్రాథమిక పాఠశాలల్లో బోధనా సహాయకులను,నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్రఅధ్యక్షులు,హనుమంతరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ పాల్గొన్నారు.





# చిల్లంచర్ల రామారావును పరామర్శించిన. డా"అనిల్ గుప్తా -చిలువేరు సమ్మిగౌడ్



**నమస్తే భారత్ :-కేసముద్రం** :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన వ్యాపారవేత్త చిల్లం చర్ల రామారావు సతీమణి సమత ఇటీవల అనారోగ్యంతో మరణించగా హైదరాబాద్ ఎల్బీనగర్ లోని గ్రీన్ హిల్స్ కాలనీలో వారి నివాసానికి వెళ్లి రామారావు, వారి పిల్లలు శ్వేత, శ్రావ్య లను పరామర్శించి,వారి కుటుంబం తో ఉన్నటువంటి బంధాన్ని గుర్తుచేసుకొని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి సమత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, డాక్టర్ బోనగిరి అనిల్ గుప్తా.ఈ పరామర్శలో వీరి వెంట శ్రీరాం శెట్టి రఘు, భవిరిశెట్టి శ్రీనివాస్, మాలే శ్రీనివాస్, భవిరిశెట్టి రాజేశ్వరరావు,శ్రీరంగం ఉపేందర్, మాలే కలినాథ్ తదితరులు పాల్గొన్నారు

# వరదలతో ముధోల్ నియోజక వర్గానికి భారీ నష్టం జరిగింది

**నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి**

**అసెంబ్లీలో వరద నష్టం పై ప్రస్తావిస్తా భారీ వర్షాలతో**

**తేదీ, ఆగస్టు 29, 2025( నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్ జిల్లా ముధోల్ నియోజక వర్గం లో భారీ నష్టం జరిగిందని, ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. రేపు వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వరద నష్టం పైనే మాట్లాడినున్నట్లు చెప్పారు. పంటలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయని రైతాంగానికి తక్షణ పరిహారం ప్రభుత్వం అందించేలా మంత్రులను, రాష్ట్ర ముఖ్యమంత్రి కి విన్నవిస్తానన్నారు. నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తానని, రోడ్లు, జనావాసాలు దెబ్బ తినడంతో పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు. వీరికి సహాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.



# స్పందించిన అనితా దేవి

**యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**



**నమస్తే భారత్ :-మరిపెడ :**యు ఎస్ ఎఫ్ ఐ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది అని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ మరిపెడ మండలం ఎల్లంపేట హై స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న మంచ్య తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు వీరబాబు విద్యార్థులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి బడికి రావడం కోసం రోడ్డు లేకపోవడం వల్ల బురదలో కాళ్లు జరి బురదలో పడిపోవడం వల్ల కాళ్లు చేతులు విరిగేటువంటి ప్రమాదం ఉంది అని బుక్స్ బురదలో పడిపోవడం జరుగుతా ఉంది ఎవరికి చెప్పాలో తెలియదని విద్యార్థులు మాట్లాడుతూ అన్నారు వీరబాబుతో విద్యార్థులు గోడు వెళ్ళబోశారు విద్యార్థుల సమస్యలను విన్న అనంతరం వీరబాబు మండల విద్యాశాఖ అధికారి అనిత దేవి తహసిల్దార్ కృష్ణవేణి తో విద్యార్థి సంఘ నాయకుడు వీరబాబు ఫోన్లో విద్యార్థుల సమస్యలను అధికారులకు వివరించారు అధికారులు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థులకు రహదారి ఏర్పాటు చేపించే బాధ్యత తీసుకుంటామని ఎంఈఓ అనిత దేవి తహసిల్దార్ కృష్ణవేణి విద్యార్థి సంఘ నాయకుడు వీరబాబు కు అధికారులు హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు వీరబాబు మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో అధికారులు వచ్చి పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయకపోతే విద్యార్థులతో కలిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పేరెంట్స్ ని కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు సుధీరు ప్రణయ్ శ్రీకాంత్ లహరి క్రాంతి మోహన్ జీవన్ ప్రణయ్ సుదీర్ క్రాంతి అంజి శీను కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం ఏరియాలో స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగావకాశాలు కల్పించాలి - కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు,ప్రభావిత మాజీ ప్రజా ప్రతినిధుల డిమాండ్

**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 29)** కొత్తగూడెం సింగరేణి ఏరియాలోని ఓపెన్‌కాస్ట్ (ఓసి) ప్రభావిత పంచాయతీల నిరుద్యోగులకు పూర్తిస్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు, రిటైర్డ్ కార్మికుల వారసులు, నిరుద్యోగులు డిమాండ్ చేశారు.వారి వివరాల ప్రకారం, సింగరేణి పరిధిలోని కాంట్రాక్ట్ కార్మిక ఉద్యోగాలు, ఓసిలో మట్టి పనులు నిర్వహించే కంపెనీల్లో స్థానిక నిరుద్యోగులను పక్కన పెట్టి, దూర ప్రాంతాల వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డుల విభాగంలో 25 మందిని నియమించగా, వారిలో ఒక్కరికి కూడా స్థానికులకు అవకాశం ఇవ్వలేదని వారు విమర్శించారు.సింగరేణి హెడ్‌ఆఫీస్ పరిధిలో, సత్తుపల్లి ఏరియాలో ఐదు కిలోమీటర్ల పరిధిలోని ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకే ఉద్యోగాలు ఇస్తున్నప్పటికీ, కొత్తగూడెం ఏరియాలో మాత్రం ఈ నిబంధనలను పాటించడం లేదని వారు తెలిపారు. దీంతో స్థానికుల నిరుద్యోగ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కొత్తగా వీకే ఓసిపి లో మట్టి పనులు నిర్వహించే కంపెనీలు, సెక్యూరిటీ గార్డుల నియామకాల్లో కూడా స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని, లేకపోతే తప్పనిసరిగా ఐదు కిలోమీటర్ల పరిధిలోని ప్రభావిత పంచాయతీల నిరుద్యోగులకు హక్కు కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పూల రవీందర్, భూక్య రవి, ప్రశాంత్, కల్లేపల్లి శివశంకర్, సతీష్, గుండ శ్రీను, గుమ్మడి సాగర్, భూక్య ప్రేమ్ తదితర స్థానిక ప్రజా ప్రతినిధులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ మోడల్ స్కూల్ ను సందర్శించిన మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్వి. దుర్గాప్రసాద్.



**నమస్తే భారత్ :- మహబూబాబాద్ :**స్థానిక జిల్లా కేంద్రంలోని అనంతారం శివారు మోడల్ స్కూల్ ను సందర్శించిన మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ .వి. దుర్గాప్రసాద్. ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, మరిపెడ ప్రిన్సిపాల్ అక్తర్ , గుర్తురుమోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తో కలిసి స్కూల్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడడం జరిగింది, విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని ,అదేవిధంగా పదవ తరగతి ఎస్ఎస్సి బోర్డు పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించడం జరిగింది. గత సంవత్సరం పదవ తరగతి 100% ఫలితాలను చూసి ప్రశంసించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం డిడి ని శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి. ఉపేందర్ రావు, మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి పీవీ నరసింహారావు కాలనీ నందు సూపర్ బజార్ నిర్మించాలని సూపర్ బజార్ ఎండి ని కలిసిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్!



**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 29)** కొత్తగూడెం ఏరియాలోని పి.వి నరసింహారావు కాలనీ నందు సూపర్ బజార్ కట్టించాలని, ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, యూనియన్ నాయకులతో కలిసి సూపర్ బజార్ ఎండి విలాస్ శ్రీనివాస్ పోతేదార్ ను కలవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి లోని జేవిఆర్ఓసి మరియు కిష్టారం ఓ.సి.పి, లలో పని చేయుచున్న ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులు ప్రతిరోజు పివిఎన్ కాలనీ నుండి రెండు కిలోమీటర్లు వెళ్లి నిత్యవసర సరుకులు తీసుకురావడంలో ఇబ్బంది కలుగుచున్నందున కాలనీలోనే సూపర్ బజార్ ఏర్పాటు చేసినచో సింగరేణికి మరియు ఉద్యోగులకు సదుపాయం కల్పించినట్లు అవుతుందని, ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా డిమాండ్ చేయడం జరిగింది, వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యల్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు ,ఎం.కొమరయ్య, పోశం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## "నియోజకవర్గ 108 అంబులెన్సులు సేవలు బాగున్నాయి " ఎమ్మెల్యే- డాక్టర్ పర్ణిక రెడ్డి



**నమస్తే భారత్,రిపోర్టర్,, లక్ష్మణ్,, 29=8=2025:** నారాయణ పేట జిల్లా: నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి లో, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే గారు రివ్యూ చేయడం జరిగింది అందులో భాగంగా నియోజకవర్గం లోని 108 అంబులెన్స్ సేవలపై కూడా రివ్యూ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఏ మండలంలోని ఏ గ్రామంలో నైనా వైద్య సహాయం అవసరం వస్తే వెంటనే మీరు108 అంబులెన్స్ కు ఫోన్ చేసి వెంటనే,సంఘటన స్థలానికి సిబ్బంది చేరుకుని, మీకు అంబులెన్స్ లోనే టెక్నీషియన్ సహాయంతో ప్రథమ చికిత్స చేస్తూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చేరుస్తుంది ఈ సేవలను నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్సులు పనితీరు మంచిగా ఉందని సిబ్బందిని మరియు సంస్థ అధికారులను అభినంది, సిబ్బందికి తగిన సూచనలు చేశారు

## సింగరేణి ప్రెస్ క్లబ్ కోసం కొత్తగూడెం ఏరియా జిఎం సాలెం రాజుకు మెమోరండం అందజేసిన శంకువార్ ప్రశాంత్,

**భద్రాది కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రెస్ క్లబ్ కు ఆమోదం.**
**శంకు వార్ ప్రశాంత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు.**



**నమస్తే భారత్ (రుద్రంపూర్ సింగరేణి ప్రతినిధి ఆగస్టు 29)** కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతం అయినటువంటి జిఎం సాలెం రాజుకు మెమోరండం అందజేసిన పాత్రికేయులు జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన సీనియర్ జర్నలిస్ట్ శంకుమార్. ప్రశాంత్, ( అధ్యక్షులు) మహంకాళి. కనకారావు, (ప్రధాన కార్యదర్శి) ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి జిఎం కార్యాలయంలో కలసి అందజేశారు, జిఎం సాలెం రాజు పాత్రికేయులతో మాట్లాడి సాను కూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రింట్ అండ్, ఎలక్ట్రాన్ మీడియా , మిత్రులు బి భూక్య ప్రేమ్ కుమార్ ,టి వినోద్ బాబు, డి వికాస్, పి ఉపేందర్ నాయుడు, బానోత్ రాము నాయక్, వి నాగయ్య, టి రాందాస్, ఆర్ నాగేశ్వరరావు,వెన్నం సతీష్ , పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం




**నమస్తే భారత్ / మద్దూరు :** మద్దూరు మండల కేంద్రంలోని శ్రీ శారద హై స్కూల్ లో ప్రతిష్టించిన వినాయకుడికి మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి శుక్రవారం సాయంత్రం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, కరస్పాండెంట్ పండరీనాథ్ మరియు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లలో పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరందు మంద అన్నారు

**తేదీ, ఆగస్టు, 29, 2025 -( నమస్తే భరత్ ప్రతినిధి):**అదిలాబాద్ మరియు నిర్మల్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం పలు జిల్లాల అదనపు కలెక్టర్లతో ఆయన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రణాళిక పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుకోవాలని తెలిపారు. ఇక్కడ కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, అధికారులంతా స్థానిక సంస్థల ఎన్నికల పకడ్బందీ ప్రణాళికలను రూపొందించాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన సామాగ్రి మొత్తం సరిపడినంత సమకూర్చుకోవాలని



అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలను నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.



ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**నమస్తే భారత్ (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 29)** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి కలెక్టర్ ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముసా యిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,024 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,033, మహిళలు 3,43,967 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగు



తుందని, ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మండల కార్యాలయాల్లో తెలియజేయాలని ఆయన తెలిపారు. అభ్యంతరాల సవరణ అనంతరం సెప్టెంబర్ రెండున తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన మౌలిక వసతులు లేదా సమస్యల పరిష్కారాలను



తమ దృష్టికి తేవడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్, బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి రేగా కాంతారావు, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నరేందర్, నోములబాలు, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించిన తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్

**నమస్తే భారత్ (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 29)** ఈరోజు కొత్తగూడెం లోని బీసీ భవనంలో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సమీక్షా సమావేశం జిల్లా అధ్యక్షులు కురిమెల్ల శంకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ బిడ్డ నూతన గ్రంథాలయ చైర్మన్ భద్రాద్రి కొత్తగూడెం పసుపులేటి వీరబాబు ని ఘనంగా శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా వీర పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో చాలా బాధ్యతగా ప్రజల పక్షాన ప్రజాస్వామ్యంలో నాలుగో పిల్లర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులు ప్రజా కామకులని అలాగే జర్నలిస్టుల పక్షాన నేనెప్పుడూ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా నేను



ముందుండి పోరాటం చేస్తానని జర్నలిస్టుల సమస్యలను జిల్లాలో అధికారులకు మరియు ముఖ్యమంత్రి రేవంత్ అన్నకు పార్లమెంట్ సభ్యురాలు రేణుకా చౌదరికి తెలియజేస్తూ మీ సంక్షేమానికి కట్టుబడతానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి పుచ్చకాయల సాంబశివరావు బీసీ నాయకులు అంకినీడు ప్రసాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, టి జే ఎం యు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చల్లగుండ్ల సతీష్, కొత్తగూడెం ములుగు వరంగల్ జిల్లాల ఇన్చార్జి సామల ప్రవీణ్, కత్తి బాలకృష్ణ,తోట,పల్లి రమణ, నాగరాజు, అరుణ్ తేజ, అపర్ణ, గంటా వెంకటేశ్వర్లు, నరసింహారావు, మహేష్ వెంకన్న కోప్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాల్వపెల్లి లో నిరుపేద కుటుంబానికి మంత్రీ సీతక్క సహాయం

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి ,తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవెందర్ ముదిరాజు గారి చొరవతొ ,నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాల్వపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**నమస్తే భారత్ జిల్లా ములుగు తేదీ, 29/08/2025శుక్రవారం:** తాడ్వాయి మండలంలోని కాల్వపెల్లి గ్రామంలో కొద్ది రోజుల క్రితం కుండపోత వర్షాలకు గ్రామానికిచెందిన సోలం గౌరమ్మ అనే మహిళ వాగులొ కొట్టుకు పోయిమృతి చెందింది. వారి దశ దిన కర్మకు ఆర్తికసాయం అందించాలని గ్రామస్తులు ఈ విషయాన్ని మంత్రిసీతక్క దృష్టికి తీసుకెల్లారు. జిల్లాపార్టీ అధ్యక్షు



డు పైడాకుల అశోక్, మండలపార్టీ అధ్యక్షుడు బొల్లుదేవెందర్ ముదిరాజ్ కృషిచేయగా సోలం గౌరమ్మ కుటుంబానికి 7000 ,రూపాయలు ఆర్తికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల బిసి అద్యక్షుడు యాశాడపు మల్లయ్య,గ్రామ అద్యక్షుడు సిద్దబోయిన శ్రీనువాస్, కోరగట్లవెంకన్న, పీరీలబొమ్మయ్య, కొప్పులకార్తీక్, పీరీలశ్రావణ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దుబాసి సుధాకర్,పురుషోత్తం నారాయణ, కోరగట్ల జగన్ సిద్దబోయిన శ్రీరాంమూర్తి, సిద్దబోయిన నరసింహరావు, అంబటి రవికుమార్,గంగులనరేష్,పీరీల యుగెందర్, సిద్దబోయిన బిక్షపతి, నరబోయిన నర్షింహ, బూషబోయిన మల్లేష్, నాంపెల్లిసంపత్, కొప్పులశ్శీనివాస్, కన్నెబోయిన తిరుపతి, దబ్బకట్ల అశోక్, కటకూరి ప్రభాకర్ రెడ్డి, గొడుగుమల్లె సుగుణ, సిద్దబోయినసాంబలక్ష్మి, కుడుములసుకన్య, యాలంస్పందన,i జయ, ఆలేం నాగమణి, వాసంకౌశల్య తదితరులు పాల్గొన్నారు.

## నానాజీపూర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

**అణగారిన వర్గాల భిన్నతి కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్**
**సర్దార్ పాపన్న పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, ఆగస్ట్ 29.** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని శుక్రవారం నానాజీ పూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బహుజన విప్లవ వీరుడు గోల్కొండ సింహం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఎంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్ర నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజల క్షేమమే ధ్యేయంగా శ్రమించే నిరంతర శ్రామికులు శాసనసభ్యులు టీ ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, శంషాబాద్ మండల గౌడ సంఘం ననాజ్ పూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులతో కలిసి మీదుగా విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల వినతి కోసం బహుజనల ఐక్యత కోసం పోరాడినటువంటి నాయకులు గోల్కొండ కోటను





ఏలినటువంటి వీరులు మహారాజులు శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని.ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి బహుజనుల చైతన్యం కోసం ఎంతో త్యాగం చేసినటువంటి మహనీయులు



అని పాపన్న సేవలను కొనియాడారు. ఆయన పోరాటస్ఫూర్తిని, త్యాగనిరతిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్రా రెడ్డి, నార్సింగ్ ఏ ఎం సి మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు ఇస్తారీ, రమేష్ యాదవ్, జగన్ గౌడ్, కొడావత్ రవీందర్ నాయక్, రామ్ గోపాల్, గ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, నర్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల నుంచి వచ్చినటువంటి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ననాజ్ పూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారి నూతన వాహన పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల సన్నిధిలో నూతన వాహన పూజ**



**ములుగు జిల్లానమస్తే భారత్తేదీ, 29/08/2025శుక్రవారం:** తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల సన్నిధిలో ములుగు జిల్లా వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి గారి నూతన వాహన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర బెజ్జురీ శ్రీనివాస్ , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ , డైరెక్టర్ ముక్తి రామస్వామి , సమ్మక్క పూజారి సిద్ధబోయిన రానా రమేష్ , కొక్కేరా పూర్ణచందర్ , పాక రాజేందర్ , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియమైన చరణ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు!

**నమస్తే భారత్, రాజేంద్రనగర్ మైలర్దేవ్ పల్లి. ఆగస్టు 29):**ప్రియమైన చరణ్య, నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు! ఈ రోజు నీ జీవితంలో ఒక కొత్త అధ్యాయంలాంటిది. ఇది ఆనందంతో, ఉత్సాహంతో నిండి ఉండాలని మేం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. నీ తండ్రి సుధీర్ కుమార్, తల్లి అర్చన, బాబాయ్ రఘువీర్ కుమార్ తరపున ఈ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.?నువ్వు మా జీవితంలోకి వచ్చిన క్షణం నుంచీ ప్రతి రోజూ పండగే. నీ చిలిపి నవ్వులు, అల్లరి మాటలు, అమాయకపు చేష్టలు మా ఇల్లును ఎప్పుడూ ఆనందంతో నింపుతాయి. నువ్వు ఒక అద్భుతమైన, తెలివైన అమ్మాయివి. నువ్వు చేసే ప్రతి పనిలోనూ కష్టపడి పని చేసే గుణం, నేర్చుకోవాలన్న తపన కనిపిస్తాయి. అవి చూసి మేం




ఎంతో గర్విస్తున్నాము.నీ కలలు నిజం కావాలని, నువ్వు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని మేం ఆకాంక్షిస్తున్నాము. నువ్వు ఈ లోకంలోకి తెచ్చిన కాంతి ఎప్పటికీ వెలుగుతూ ఉండాలి. నీ చుట్టూ ఉన్న ప్రపంచానికి నువ్వు ఆనందాన్ని పంచుతూ ఉండాలి. ఈ పుట్టినరోజు, రాబోయే సంవత్సరాలు నీకు ఎన్నో విజయాలను, ఆనందాలను తీసుకురావాలని కోరుకుంటున్నాము. ఈ అద్భుతమైన రోజున, నీకు మా కుటుంబం తరపున, మిత్రులందరి తరపున మరియు శ్రేయోభిలాషుల తరపున హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. నువ్వు ఎప్పుడూ ఇలాగే సంతోషంగా ఉండాలి.
ఇట్లు,సుధీర్ కుమార్, అర్చన మరియు రఘువీర్ కుమార్

# భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 50,000 వేల రూపాయల పరిహారం ఇవ్వాలి**

**ములుగు జిల్లా నమస్తే భారత్ తేదీ, 29/08/2025శుక్రవారం:** తూముల వాగుకు మరియు జంపన్న వాగు కు ఇరువైపులా చిలుకల గుట్ట వరకు కరకట్ట నిర్మాణం చేపట్టాలి ఇసుక మేటలు వేసిన పొలాలలో ప్రభుత్వమే ఇసుక మేటలను తొలగించాలి లేదా లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలిబడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు తాడ్వాయి మండలంలోని ఊరట్టం, కన్నెపల్లి, నార్లపూర్, గ్రామాలలోని నష్టపోయిన రైతులతో కలిసి ఆమె పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ మేడారం ఊరట్టం, కన్నెపల్లి, నార్లాపూర్, గ్రామాలలో వందలాది ఎకరాల పంట నష్టం జరిగిందని అలాగే దాదాపు వందల ఎకరాల వ్యవసాయ భూములలో ఇసుక మేటలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు



పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు. అదేవిధంగా భారీ వర్షంతో పంట పొలాలలో ఇసుకమేటలు ద్వారా రైతులు నష్టపోతున్నారని వాటిని ప్రభుత్వమే తొలగించాలని ఆమె కోరారు. తూముల వాగుకు మరియు జంపన్న వాగుకు ఇరువైపులా చిలుకల గుట్ట వరకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో తాడ్వాయి మాజీ జెడ్పిటిసి గ్రామ సహాయం శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, మాజీ సర్పంచులు చిడం బాబురావు, గొంది శ్రీధర్, సిద్ధబోయిన చిన్నక్క, శివరాజ్, ఎటునాగారం మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జాడి బాబురావు, మాజీ ఎంపిటిసి సోలం వెంకన్న, గజ్జల రాంబాబు, చిర్ర సంజీవరెడ్డి, నల్లముక్క లక్ష్మీ సమ్మయ్య, గొంది లోకమూర్తి, గోపాల్ పురం సతీష్, సంకె ప్రణయ్, కోరం సమ్మక్క, మాదరి కేశవరావు, రాజిరెడ్డి, బెండల నరసయ్య, కేశవరావు నీలం రాములు, సాగర్, రోహిత్, కిషోర్, ఇరుప చంద్రశేఖర్, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నగోల్కొండ పి.ఎ.సిఎ.స్ చైర్మన్ బొమ్మ దౌణాకర్ జన్మదిన వేడుకలు





**పుట్టిన రోజు సందర్భంగా ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**నమస్తే భరత్ , రాజేంద్రనగర్, ఆగస్ట్ 29.** మండల పరిధిలోని చిన్నగోల్కొండ సహకార బ్యాంక్ చైర్మన్ బొమ్మ దౌనాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తన జన్మదిన సందర్భంగా ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దవణాకర్ గౌడ్స్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో దవణాకర్ గౌడ్ రాజకీయంగా మరింత ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి మాజీ జెడ్పిటిసి తన్వీరాజ్ ముదిరాజు, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, కౌన్సిలర్లు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,ప్రవీణ్ గౌడ్ మాజీ సర్పంచ్లు దండు ఇస్త్రారి,జగన్ గౌడ్,యాదగిరి రెడ్డి,రాజగోపాల్ నర్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనిగొని శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ ముదిరాజ్,విట్టల్ నాథ్ గౌడ్,జిల్లా ఆనంద్,నీల శ్రీధర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దౌనాకర్ గౌడ్ కు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదకర మాత్రలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నేటి యువత అప్రమత్తంగా ఉండాలి**



**నమస్తే భరత్ , రాజేంద్రనగర్, ఆగస్ట్ 29.** ఓ వ్యక్తి నుంచి ప్రమాదకరమాత్రలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ ఈరోజు ఓ వ్యక్తి నుంచి సుమారు 1143 గ్రాముల (1.14 కిలోల) ఉన్న మాత్రలను లు నడి బిర్జు తండ్రి పండిట్ వయస్సు 37 సంవత్సరాలు మల్లేపల్లి హైదరాబాద్( మహారాష్ట్ర) వ్యక్తి నుంచి నిషేధిత మాత్రలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మత్తు కలిగించే టాబ్లెట్లు కర్ణాటక రాష్ట్రం నుంచి తీసుకురావడం జరిగిందని తెలిపారు. %ూ% 2 కూడా సరఫరాదారుగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి మత్తు మాత్రలు చాలా ప్రమాదకరమని, నేటి యువత వీటిపట్ల ప్రముత్తంగా ఉండాలన్నారు. ఒకసారి ఈ బారిన పడితే జీవితం నాశనం అవుతుందని కాబట్టి మత్తు జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా మనమందరం భాగస్వాములను కావాలని తెలిపారు.

# ప్రేమతో అన్నయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోదరి సోనియా, సోదరుడు బింటూ



**నమస్తే భారత్,మైలార్దేవ్పల్లి:** బాస్పల్లి ప్రభాకర్, బాస్పల్లి రేఖ దంపతుల మొదటి కుమారుడు బాస్పల్లి రోహిత్ తన 25వ పుట్టినరోజును ఆగస్టు 29న జరుపుకున్నారు. ఈ సందర్భంగా, రోహిత్‌కి ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.?ముఖ్యంగా, రోహిత్ చెల్లెలు సోనియా, తమ్ముడు బింటూ తమ ప్రియమైన అన్నయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. “మా అన్నయ్య రోహిత్ ఎల్లప్పుడూ ఆనందంగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాము. మీరు మాకు ఎల్లప్పుడూ ఒక స్ఫూర్తిదాయకం. మీరు విజయం సాధించడానికి మరియు జీవితంలో గొప్ప విషయాలను సాధించడానికి మీ దారులు ఎల్లప్పుడూ తెరిచి ఉండాలని మేము కోరుకుంటున్నాము,” అని వారు పేర్కొన్నారు.

# యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు.

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకో నున్నట్లు వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దావ్రు, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు.పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.అలాగే మంత్రి తుమ్మల వరదల కారణంగా జరిగిన పంట నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. (శుక్రవారం) సాయంత్రానికి నిర్దిష్టమైన లెక్కలతో పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం వరద బాధిత ప్రాంతాల కలెక్టర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి నిధులు ఖర్చు చేయాలి

**కట్టంగూర్, ఆగస్టు 23 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నకిరేకల్ నియోజకవర్గానికి మంజూరైన సుమారు రూ.150 కోట్ల నిధులను రాజకీయాలకు అతీతంగా ఖర్చు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎక్కడైతే మంజూరైన నిధులు మార్చకుండా అక్కడే ఖర్చు చేసి పనులను పూర్తి చేయాలన్నారు. కేసీఆర్ గ్రామ పంచాయతీలకు అందజేసిన ట్రాక్టర్లు వినియోగంలో లేకుండా పోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలో అమృత పథకం కింద రూ.5 కోట్లు మంజూరు చేయించానని, ఆ పనులు ఇప్పటికి మొదలు కాలేదన్నారు.చంద్రబాబు కనుసన్నల్లో రేవంత్ పాలనగతంలో వర్షాలు వచ్చినప్పుడు కేసీఆర్ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బీఆర్ఎస్ శ్రేణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టేవారన్నారు. గత వారం రోజుల నుండి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సహాయ చర్యలు చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లు

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 86
Saturday,august,30,2025

శనివారం,
ఆగస్టు 30, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY




# అభిమాని పట్ల చిరు ఆప్యాయత

## ఆదోని నుంచి సైకిల్‌పై వచ్చిన మహిళకు ఆదరణ

మహోన్నత వ్యక్తిత్వం, అపారమైన సేవాతత్వంతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వీరాభిమాని రాజేశ్వరి, చిరంజీవిని ఒక్కసారి ప్రత్యక్షంగా కలవాలన్న ఆశతో సైకిల్‌పై హైదరాబాద్‌కి సాహసోపేతమైన యాత్ర ప్రారంభించారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో కష్టాలు ఎదురైనా, చిరు మీద ఉన్న అపారమైన అభిమానమే ఆమెకు బలంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, ఆమెను స్వయంగా ఆహ్వానించి, తన అభిమానానికి అద్భుతమైన గుర్తుగా చీరని బహుకరించారు. అలానే తన పిల్లల చదువుకి సంబంధించిన బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అయితే రాజేశ్వరి, తన పిల్లలతో కలిసి మెగాస్టార్‌ను కలిసిన సమయంలో చిరంజీవికి రాఖీ కట్టి, ఆయనను తన అన్నయ్యలా భావిస్తున్నట్టు-తెలిపారు. ఈ అనుబంధానికి స్పందించిన చిరు, ఆమెకు సాంప్రదాయబద్ధంగా చీరను బహుమతిగా ఇవ్వడం, ఆశీర్వాదాలు అందించడం జరిగింది. తన అభిమానిని భావోద్వేగంతో గుర్తించిన చిరంజీవి, రాజేశ్వరి పిల్లల విద్యా భారం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు వెలుగుల బాటలో సాగేలా చేయడమే తన బాధ్యతగా భావించారు. అభిమానులను కేవలం అభిమానులుగానే కాకుండా,



తన కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరో బలమైన ఉదాహరణగా నిలిచింది. ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు చిరంజీవి పెద్ద మనసును ప్రశంసిస్తూ, తెరపై నటన ఒక్కటే కాదు – నిజ జీవితంలోనూ ఆయన ఓ మహామనిషి అని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు-, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకర వరప్రసాద్' చిత్రంతో కూడా ప్రేక్షకులను ఆకట్టు-కునేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండు సినిమాలూ జెట్ స్పీడ్‌తో షూటింగ్ దశలో ఉన్నట్టు-సమాచారం.



# అఖండ-2 విడుదల మరింత ఆలస్యం

విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడింది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడించడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.



# నివేద థామస్ కొత్త లుక్

కొందరు ఎంతగా నియంత్రించాలనుకున్నా అధిక బరువు సమస్య నుంచి బయటపడలేరు. అదే జాబితాలో ఉంది నివేద థామస్. ఈ బ్యూటీ తనదైన అందం, ప్రతిభతో పాటు మంచి మాట తీరుతోను అందరి హృదయాలను కొల్లగొడుతుంది. నివేద థామస్ ఒక మలయాళీ అమ్మాయి అయినా కానీ, తెలుగులో అద్భుతంగా మాట్లాడి మనసుల్ని గెలుచుకుంటుంది. అందుకే ఈ బ్యూటీ రేసులో వెనకబడటాన్ని అభిమానులు సహించలేకపోతున్నారు. అయితే నివేద ఇటీవల అవకాశాలు అందుకోలేకపోవడానికి కారణంఅధిక బరువు సమస్య అని చెబుతున్నారు.


ఇటీవల కొంతకాలంగా నివేద అదుపు తప్పి బరువు పెరగడం తీవ్ర ఆందోళనలకు కారణమైంది. ఇదే తీరుగా బరువు పెరుగుతూ ఉంటే, మునుముందు మమ్మీ, ఆంటీ పాత్రలకు కూడా ఎంపికవ్వడం కష్టమని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. నివేద తిరిగి నిన్ను కోరి, బ్రోచేవారెవరురా లో కనిపించినట్టుగా హీరోయిన్ మెటీరియల్ లుక్‌తో కనిపించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కానీ నివేద మాత్రం దీనికోసం జిమ్ లో కసరత్తులు చేయకపోవడం, అదనంగా శ్రమించకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. అయితే నివేద ఉన్నట్టుండి ఇటీవల కొత్త ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈసారి కొంత బరువు తగ్గి అందంగా కనిపించింది. లేటెస్ట్ ఫోటోషూట్ చూడగానే అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. నివేద ఈజ్ బ్యాక్! అంటూ ఫ్యాన్స్ తమ ఫేవరెట్ నటికి వెల్ కం చెబుతున్నారు. 2025 గదర్ అవార్డుల్లో కనిపించిన రూపానికి ఇప్పటికి చాలా మెరుగ్గా కనిపిస్తోంది. ఇప్పుడు బరువు తగ్గింది. ఇంకా మునుముందు బరువు తగ్గేందుకు ఆస్కారం ఉందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. నివేద ఇదే తీరుగా కసరత్తులతో మరింత స్లిమ్ గా మారాలని కోరుకుంటున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే ... ఇటీవల %-%35- చిన్న కథ కాదు%-% అనే చిత్రంలో ఒక స్కూల్ పిల్లాడికి తల్లిగా నటించిన నివేద థామస్ తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటనకు గాను గద్దర్ అవార్డ్స్ లో ఉత్తమ నటి పురస్కారాన్ని గెలుచుకుంది. ప్రస్తుతం బరువు తగ్గుతోంది. మునుముందు ఇంకా స్లిమ్ గా మారి టాలీవుడ్ లో మరిన్ని చిత్రాల్లో నటించేందుకు అవకాశం ఉందని భావిస్తున్నారు.

# విశాల్, ధన్సిక నిశ్చితార్థం..

కోలీవుడ్ యాక్షన్ హీరో, విలక్షణ నటుడు విశాల్ తన పుట్టినరోజున అభిమానులకు తీపి కబురు అందించారు. తన ప్రేయసి, ప్రముఖ నటి సాయి ధన్సికతో ఆయన నిశ్చితార్థం శుక్రవారం ఘనంగా జరిగింది. చెన్నైలోని విశాల్ నివాసంలో జరిగిన ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. ప్రస్తుతం ఈ జంట ఉంగరాలు మార్చుకుంటున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గత మే నెలలోనే తాము ప్రేమలో ఉన్న విషయాన్ని విశాల్, ధన్సిక అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి, విశాల్ పుట్టినరోజైన ఈరోజే వీరి వివాహం జరగాల్సి ఉంది. అయితే, విశాల్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నడిగర్ సంఘం (తమిళ నటీనటుల సంఘం) భవన నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో పెళ్లిని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని విశాల్ గతంలో ప్రకటించారు. ఇక నటి సాయి ధన్సిక విషయానికొస్తే, జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి తన ప్రతిభతో ఎదిగారు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'కబాలి' చిత్రంలో ఆయన కూతురి పాత్రలో అద్భుతంగా నటించి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా తర్వాత ఆమెకు తమిళంతో పాటు తెలుగులోనూ వరుస అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఇద్దరూ తమ కెరీర్‌లో బిజీగా ఉండగా, త్వరలోనే వీరి పెళ్లి తేదీని ప్రకటించే అవకాశం ఉంది.



# శివాజీ మూవీలో అందుకే విలన్‌గా నటించలేదు: సత్యరాజ్



తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం శివాజీ. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విలన్‌గా సుమన్ నటించాడు. అయితే ఈ సినిమాలో విలన్ పాత్రకి మొదటగా సత్యరాజ్‌ని అనుకున్న విషయం తెలిసిందే. కానీ అనుకోని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ నుంచి సత్యరాజ్ తప్పుకున్నాడు. దీంతో మీడియాలో రజనీకి, సత్యరాజ్‌కి గొడవ అయ్యిందని అందుకే ఈ సినిమా చేయడానికి సత్య రాజ్ ఒప్పుకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే దాదాపు 18 ఏండ్ల తర్వాత ఈ వివాదంపై తాజాగా స్పందించాడు నటుడు సత్యరాజ్. తాను శివాజీ సినిమా ఎందుకు చేయలేదు అనే కారణాన్ని వెల్లడించాడు. శివాజీ సినిమా నేను ఒప్పుకోకపోవడానికి బలమైన కారణముంది. నా కెరీర్ అప్పుడప్పుడే మొదలైంది. అప్పుడే హీరోగా నటించడం గుర్తింపు రావడం జరుగుతుంది. ఆ సమయంలో శంకర్ నా దగ్గరికి వచ్చి విలన్ రోల్ ఆఫర్ చేశాడు. నేను అప్పుడు విలన్‌గా అంగీకరించి ఉంటే తర్వాత నాకు అన్ని విలన్ పాత్రలే దొరికేవి. అందుకే శంకర్ ఇచ్చిన ఆఫర్‌ని రిజెక్ట్ చేశాను. అయితే నేను రిజెక్ట్ చేసిన అనంతరం



# నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. 66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో. శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567